BHARATH SAMACHAR DIGITAL

27, మార్చి 2026, శుక్రవారం భారత్ సమాచార్

వేధింపులు తాళలేక ఏఎన్ఎం ఆత్మహత్యాయత్నం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల వేధింపులు తట్టుకోలేక రజిని అనే మహిళా ఏఎన్ఎం శుక్రవారం మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. అధికారుల ఒత్తిడి, మానసిక వేధింపుల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాధితురాలు కన్నీటి పర్యంతమైంది.

ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సౌజన్య, శిరీషలు తనను విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రజిని ఆరోపించారు. అనవసర ఒత్తిడి భరించలేక మెట్‌ఫార్మిన్ మాత్రలు మింగిన ఆమెను, తోటి సిబ్బంది గమనించి వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా ఇక్కడి వేధింపుల వల్ల ఒకరు ఉద్యోగం వదిలేశారని, మరికొందరు బదిలీల కోసం చూస్తున్నారని సమాచారం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

© 2026 Bharath Samachar